గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- ఊరూరా ఘనంగా హరితోత్సవం

సుల్తానాబాద్‌రూరల్: సుద్దాలలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్, జూన్ 19: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సుద్దాలలో ఏర్పాటు చేసిన హరితోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా హరితహారంలో లక్షలాది మొక్కలను నాటామని వివరించారు. ఇక్కడ ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి, ఎంపీడీవో శశికళ, సర్పంచ్ కాసర్ల అంజలి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ దీకొండ భూమేశ్ కుమార్, జాగృతి కన్వీనర్ బొంకూరి ఐల్లయ్య, ఎంపీవో ఫయాజ్‌అలీ, ఎంపీటీసీ నిర్మల-ఓదెలు, ఉప సర్పంచ్ రాజ, నాయకులు శ్రీనివాస్ రావు, ప్రశాంత్, ముత్యాలు, సదయ్య, శ్రీనివాస్, సతీశ్, కిషన్‌రావు, పోచాలు, బీఆర్ఎస్, ఆర్‌బీఎస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. అలాగే గర్రెపల్లి తెలంగాణ గురుకుల పాఠశాలలో సర్పంచ్ వీరగోని సుజాత-రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో హరితోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ ఉప సర్పంచ్ మధు, ఎంపీటీసీ అనూష, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వార్డు-కోఆప్షన్ సభ్యులు మల్లయ్య, అనిత, శ్రావణి, అరుణ, హన్మంతరావు, నంద కిశోర్ తదితరులున్నారు.

భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం

మంథని రూరల్, జూన్ 19: భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతవరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ డాక్టర్ సర్వే సంగీత సత్యనారాయణ అన్నారు. సోమవారం సిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతి బరాజ్ వద్ద సంపదవనంలో ఆమె సోమవారం ఉత్సవాల్లో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎస్సారెస్పీ కాలువల వెంబడి సైతం మొక్కలను నాటాలన్నారు. జిల్లావ్యాప్తంగా 353 పల్లె ప్రకృతి వనాలు, 65 బృహత్ ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామన్నారు. గత ఎనిమిదేళ్లలో జిల్లాలో 5 కోట్లకు పైగా మొక్కలను నాటామని కలెక్టర్ వెల్లడించారు. ఇక్కడ సర్పంచ్ దండె ప్రసాద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డీఆర్డీవో శ్రీధర్, ఎంపీపీ కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ బండి ప్రకాశ్, ఎఫ్ఆర్వో శ్రీనివాస రావు, ఐకేపీ ఏపీఎం పద్మ తదితరులున్నారు.

మనుగడ కోసమే..

మంథని, జూన్ 19: భవిష్యత్ తరాల మనుగడ కోసమే సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ తెలిపారు. గిరిజన, మైనార్టీ గురుకుల కళాశాలల్లో చైర్‌పర్సన్ మొక్కలు నాటి మాట్లాడారు. ఇక్కడ కమిషనర్ శారద, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్లు వీకే రవి, కుర్రు లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, కొట్టే పద్మ-రమేశ్, గట్టు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, జూన్ 19 : మండలం వ్యాప్తంగా హరితోత్సవాన్ని నిర్వహించారు. జూలపల్లి, కుమ్మరికుంట, అబ్బాపూర్‌లో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఇక్కడ సర్పంచులు మేచినేని సంతోష్‌రావు, బంటు ఎల్లయ్య, మాంకాళి తిరుపతి, ఈర్ల మల్లేశం, తొంటి పద్మ, సొల్లు పద్మ, కొత్త శకుంతల, ఎంపీటీసీ సభ్యులు తమ్మడవేని మల్లేశం, దండె వెంకటేశం, కత్తెర్ల శ్రీనివాస్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఏపీవో సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఓదెల మండలంలో..

ఓదెల, జూన్ 19: ఆయా గ్రామాల్లోని రహదారులు, శ్మశాన వాటికలు, చెరువు కట్టల మీద ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పండుగ వాతావరణం నెలకొనే విధంగా వన నర్సరీలు, మొక్కలు నాటే ప్రదేశాలలో రంగు, రంగుల ముగ్గులను మహిళలు వేశారు.

పచ్చదనం పెంపునకు చర్యలు

పెద్దపల్లి, జూన్19: పెద్దపల్లిలో పచ్చదనం పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ దినోత్సవం సందర్భంగా ఫైర్‌స్టేషన్ ఆవరణలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లైశెట్టి భిక్షపతి, కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ శివప్రసాద్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏ రాష్ట్రంలో లేని విధంగా..: చందర్

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 19: ఏ రాష్ట్రంలో లేనివిధంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే లక్ష్యంతో హరితహారం కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టినట్లు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆర్ఎఫ్ సీఎల్ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటి తొమ్మిదో విడుత హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. హరితహారం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో 10శాతం నిధులు గ్రీన్ బడ్జెట్ కింద కేటాయించి మొక్కలు పెంపకం కోసం ఉపయోగించేలా చట్టం చేశారని వివరించారు. నాటిన మొక్కల్లో కనీసం 85శాతం జీవించి ఉండేలా బాధ్యతలను కూడా ప్రజాప్రతినిధులు, అధికారులకు అప్పగించారని ఎమ్మెల్యే తెలిపారు. ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ ప్రారంభించిన గ్రీన్ చాలెంజ్‌కు దేశవ్యాప్తంగా ప్రముఖులు స్పందించి మొక్కలు నాటుతున్నారన్నారు. ఎనిమిదిరోజుల విడుతలుగా నిర్వహించిన హరితహారం కారణంగా స్థానికంగా కాలుష్యం తగ్గిందని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పీలు, స్వశక్తి మహిళల సహకారంతో వెయ్యి మొక్కలు నాటారు. ఇక్కడ కమిషనర్ సుమన్‌రావు, కార్పొరేటర్లు నీల పద్మ-గణేశ్, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, బాలరాజ్‌కుమార్, నాయకులు తోడేటి శంకర్‌గౌడ్, దొమ్మేటి వాసు, కొలిపాక మధుకర్‌రెడ్డి తదితరులున్నారు.

ఎలిగేడులో..

ఎలిగేడు, జూన్ 19: మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామాల నాయకులు, అధికారులు మొక్కలు నాటారు. ఇక్కడ జడ్పీపీపీ, ఎంపీపీ మండిగ రేణుక, తానిపర్తి స్రవంతి, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్‌రెడ్డి, సర్పంచులు బూర్ల సింధూజ, మాడ కొండాల్‌రెడ్డి, ఆర్‌కే రాజా, దుగ్యాల శ్వేత, అర్శనపెల్లి వెంకటేశ్వరరావు, తంగెళ్ల స్వప్న, గోపు విజేందర్‌రెడ్డి, చిలుముల సౌమ్య, పెద్దోల్ల అయిలయ్య, దేవరనేని ప్రభావతి, గొల్లె కావేరి, సింగిరెడ్డి ఎల్లవ్వ ఉన్నారు.

రామగిరి మండలంలో..

రామగిరి, జూన్ 19: కార్యక్రమాల్లో తహసీల్దార్ రాంమ్మోహన్, ఎస్ఐ కే రవిప్రసాద్, సర్పంచులు గంట పద్మ, పల్లె ప్రతిమ, బుర్ర పద్మ, అల్లం పద్మ, ప్రశాంతి, సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీ రావు బడికెల విజయ, మైదం కుమార్, కొండవేన ఓదెలు, పాశం ఓదెలు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్, జూన్ 19 : సుల్తానాబాద్‌లోని మినీ స్టేడియంలో మొక్కలు నాటి హరితోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత-రమేశ్, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక-శ్రీనివాస్, కమిషనర్ రాజశేఖర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్‌రావు, పట్టణాధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, కౌన్సిలర్లు పసెడ్ల మమత-సంపత్, చింతల సునీత-రాజు, పారుపెల్లి జ్ఞానేశ్వరి, రేవెల్లి తిరుపతి, తిప్పారపు దయాకర్ ఉన్నారు.

ముత్తారం మండలంలో..

ముత్తారం, జూన్ 19: సీతంపల్లిలో సర్పంచ్ పులిపాక నగేశ్‌తో కలిసి ఎంపీపీ జక్కుల ముత్తయ్య మొక్కలు నాటారు. ఇక్కడ సర్పంచులు నూనె కుమార్, సిరికొండ బక్కారావు, అత్తె లలిత-చంద్రమౌళి, తుంగాని సమ్మయ్య, తూటి రజిత-రఫీ, ఎర్రం శారద-సదానందం, పర్శ లక్ష్మి, గాదం స్రవంతి, సంపత్‌రావు, సతీశ్‌గౌడ్, ఉప్పు సుగుణ, రమేశ్, ఆర్‌బీఎస్ బాధ్యుడు అత్తె చంద్రమౌళి ఉన్నారు.

ధర్మారం మండలంలో..

ధర్మారం, జూన్ 19: నంది మేడారం, సాయంపేటలో నీటి పారుదల శాఖ ఖాళీ స్థలాల్లోని సంపద వనాల్లో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ,జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ఎంపీడీవో జయశీల, ఎఫ్ఆర్వో స్వాతి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇక్కడ సర్పంచులు సామంతుల జానకి శంకర్, చెనెల్లి సాయి కుమార్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సలామొద్దీన్, విండో వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు,ఎంపీవో రమేశ్, ఏపీవో నాడెం రవి, ఏపీఎం తులసీ మాత, ఎఫ్‌బీవో స్వాతి, పీఆర్ ఏఈ రాజశేఖర్, ప్రత్యేక అధికారి పంపరి శంకర్, ఉప సర్పంచ్ బద్దం శ్యామల తిరుమల్ రెడ్డి అంగన్‌వాడీ టీచర్లు మేడారం అరుణ, బొడ్డు మహేశ్వరి, సాన రజిత, బోగె శ్రీలత, చెనెల్లి కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్ మండలంలో..

కమాన్‌పూర్, జూన్ 19: మండలంలో ఊరూరా ఘనంగా నిర్వహించారు. జూలపల్లిలో సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మల్లికార్జున టెంపుల్ వద్ద మొక్కలు నాటి ప్రారంభించారు. ఇక్కడ ఎంపీడీవో విజయ్ కుమార్, కార్యదర్శి వెంకటరమణ, ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జూలపల్లి: కుమ్మరికుంటలో మొక్క నాటుతున్న ఎంపీపీ రమాదేవి

ముత్తారం: లక్కారంలో మొక్కను నాటుతున్న సర్పంచ్ లలిత

పెద్దపల్లి: మొక్క నాటి నీళ్లు పోస్తున్న చైర్‌పర్సన్ మమతారెడ్డి

నేడు తెలంగాణ విద్యా దినోత్సవం

పెద్దపల్లి, జూన్ 19: జిల్లాలో మంగళవారం తెలంగాణ విద్యా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ ఎస్ సంగీత సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మన ఊరు -మన బడి కింద పనులు పూర్తి చేసిన ధర్మారం మండలంలోని 3 పాఠశాలలు, పెద్దపల్లి నియోజకవర్గంలోని 11 పాఠశాలలు, రామగుండం నియోజకవర్గంలోని 4 పాఠశాలలు, మంథని నియోజకవర్గంలోని 3 పాఠశాలలు ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రతి గ్రామంలో ఉదయం 7: 30 నుంచి 8 :45 గంటల వరకు షెడ్యూల్ ప్రకారం పాఠశాలల విద్యార్థులతో ర్యాలీలను నిర్వహిస్తామని, తొమ్మిదేళ్లలో విద్యారంగంలో సాధించిన ప్రగతిని వివరిస్తూ గ్రామస్తులు, తల్లిదండ్రులకు కరపత్రాలు పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 9:30 నుంచి 11 గంటల దాకా జాతీయ పతాకావిష్కరణ చేసి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో విద్యారంగంలో సాధించిన విజయాలను తెలియజేస్తామని తెలిపారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వేడుకలను మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. పాఠశాల నుంచి కళాశాల స్థాయి దాకా ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం, ఉత్తమ సేవలందిస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులకు సన్మానం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

రేపు 'ఖని'లో ఆధ్యాత్మిక దినోత్సవం

కోల్‌సిటీ, జూన్ 19: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 21వ తేదీన గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించనున్నట్లు కమిషనర్ సుమన్ రావు తెలిపారు. ఉదయం 5.30 గంటలకు స్వామివారి సుప్రభాత సేవ, 7 గంటలకు సహస్ర నామార్చన, వేద పారాయణం, 10 గంటలకు సుదర్శన హోమం, పూర్ణాహుతి, 11 గంటలకు విష్ణు సహస్ర నామ పారాయణం, భగవద్గీత పారాయణం, మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ అభివృద్ధి దాతలు, కవులు, కళాకారులకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేతుల మీదుగా సన్మానాలు ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణ వైభవాన్ని తెలియజేస్తూ ప్రసంగం ఉంటుందని, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదానం అనంతరం కూచిపూడి, భరత నాట్య నృత్య ప్రదర్శనల, కోలాట, హరినామ సంకీర్తన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నగర పాలక కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అన్నపూర్ణకాలనీలో ఉచిత వైద్యశిబిరం

జ్యోతినగర్, జూన్ 19: ఎన్టీపీసీ మేడిపల్లిరోడ్‌లోని అన్నపూర్ణకాలనీలో సోమవారం త్రిశూల్ యూత్ సహకారంతో మంచికట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్య శిబిరాన్ని నిర్వహించారు. 26వ డివిజన్ కార్పొరేటర్ మంచికట్ల దయాకర్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించగా, కరీంనగర్ వన్ దవాఖాన వైద్యులు స్థానికులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఇక్కడ పల్లికొండ నాగరాజు, మేడి మహేశ్, నవీన్‌కుమార్, నాగరాజు, సందీప్, దుర్గాప్రసాద్, డాక్టర్ రమేశ్, భిక్షపతి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

జ్యోతినగర్(రామగుండం), జూన్ 19: బీఆర్ఎస్ రామగుండం 22వ డివిజన్ అధ్యక్షుడు మాడిశెట్టి రవిని ఆయన ఇంట్లో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం పరామర్శించారు. రవి చేతికి ఇటీవల సర్జరీకాగా, ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇక్కడ డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, నాయకులు తోడేటి శంకర్‌గౌడ్, అడ్డాల రామస్వామి, రామగుండం పట్టణాధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, ఈదునూరి శ్రీకాంత్, కిరణ్ తదితరులున్నారు.

ఏఐఎల్‌యూ రాష్ట్ర మెంబర్లకు సన్మానం

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 19: ఆలిండియా లాయర్స్ యూనియన్(ఏఐఎల్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా సీనియర్ న్యాయవాది చందాల శైలజ, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది గోషిక ప్రకాశ్‌ను సోమవారం న్యాయవాదులు సన్మానించారు. పట్టణంలోని న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్ కార్యాలయంలో వారి నియామకంపై హర్షం వ్యక్తం చేసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఇక్కడ సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఎరుకల ప్రదీప్‌కుమార్, ఎండీ ఉమర్, లింగస్వామి, ఇరుగురాళ్ల మహేందర్, ప్రసన్న, అంజలి, రవీందర్, వరలక్ష్మి, షానవాజ్, రాజ్యలక్ష్మి, దాదాసలాం, డీ తిరుపతి, సౌమ్య, ఆసిఫ్ ఉన్నారు.

మట్టి రోడ్డు పనులు ప్రారంభం

ఎలిగేడు, జూన్ 19: ఎలిగేడు మండలంలోని ధూళికట్ట ఊరచెరువు నుంచి తేలుకుంటకు వెళ్లే దారిని బాగు చేసేందుకు ఎమ్మెల్సీ సీడీపీ గ్రాంట్ నిధులు రూ. 5 లక్షలతో మట్టి రోడ్డు పనిని సర్పంచ్ గొల్లె కావేరి, నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకుడు ఎన్ సుధాకర్‌రావు, ఎంపీటీసీ ఇరుగురాల సావిత్రమ్మ, మాజీ ఎంపీటీసీ గొల్లె భూమేశ్ తదితరులున్నారు.